నమస్తే తెలంగాణ

సిద్దిపేట

వాతావరణం
గరిష్ఠం 30.2°
కనిష్ఠం 16.3°

బుధవారం 3, జనవరి 2018 | ntnews.com ntsiddipet.com | పేజీలు : 16



టీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

- గులాబీ కండువా కప్పుకున్న 500 మంది ఇతర పార్టీల కార్యకర్తలు
- కోటిమందికి జీవనోపాధిని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- 24గంటల కరెంట్ సరఫరా సాహసోపేత నిర్ణయం
- ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్‌లోకి చేరికలు
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

3



- ఉద్యమకారుడికి సముచిత స్థానం
- నియామక ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్
- టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా సేవలు

16

ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా

ఎర్రోళ్ల శ్రీనివాస్

పకడ్బందీగా 'పది'

- 50 రోజుల యాక్షన్ ప్లాన్ విడుదల
- వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళిక
- ప్రారంభమైన ప్రత్యేక తరగతులు..
- సాయంత్రం వేళలో విద్యార్థులకు స్నాక్స్
- మంత్రి హరీశ్‌రావు దిశానిర్దేశం
- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి నిరంతర పర్యవేక్షణ
- జిల్లాలో 271 పాఠశాలలు, 11,445 మంది విద్యార్థులు
- ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు అవార్డులు

9

పదోతరగతి పైచదువులకు పునాదిలాంటిది..! 'పది'మెట్లెక్కుతేనే ఉన్నత చదువుకు మార్గం దొరికేది..! నాలుగు రాళ్లు సంపాదించగలిగే పట్టాలు చేతికొచ్చేది..! ప్రభుత్వం పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన విద్యను బోధిస్తున్నది. పరీక్షల టైం టేబుల్ ఇప్పటికే విడుదల కావడంతో.. జిల్లా విద్యాశాఖ 50 రోజుల యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. 100 శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నది. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు దిశానిర్దేశం, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ తరగతుల్లో విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ ఇవ్వడం, సందేహాలను నివృత్తి చేయడంతో పాటు స్నాక్స్‌ను కూడా అందిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి.. గాడిన పడేలా ప్రత్యేక చొరువ తీసుకుంటున్నారు. అంతేకాదు ఉత్తమ ఫలితాలు సాధించిన స్కూళ్లకు అవార్డులు అందించనున్నారు. జిల్లాలో 271 పాఠశాలల్లో 11,445 మంది 'పది' విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

-సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ





పనులు కొనసాగుతున్న దృశ్యం

గజ్వేల్‌కు కొత్త అందం

- రూ. 12.50 కోట్లతో ఇందిరాపార్కు-కోటమైసమ్మ రోడ్డు అభివృద్ధి
- నాలుగు లేన్లుగా సీసీ రోడ్డు నిర్మాణం..
- రెండు చోట్ల జంక్షన్‌ల ఏర్పాటు
- ఇరువైపులా 'డాట్ ఫర్ యుటిలిటీ' సౌకర్యం

10

గజ్వేల్ పట్టణం మరో అందాన్ని సొంతం చేసుకోబోతున్నది.. ప్రభుత్వం ఇందిరా పార్కు నుంచి కోటమైసమ్మ వరకు గల రోడ్లును నిర్మిస్తున్నది. ఇందుకోసం రూ. 12.50 కోట్లు మంజూరు కాగా.. పనులు ముమ్మరమయ్యాయి. మధ్యలో డివైడర్, రెండు చోట్ల జంక్షన్‌లతో నాలుగులేన్లుగా సీసీ రోడ్డును నిర్మిస్తున్నారు. అంతేకాదు రాష్ట్రంలో తొలిసారిగా భవిష్యత్‌లో రోడ్డు తవ్వకుండా ఇరువైపులా డాట్‌ఫర్ యుటిలిటీ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు.

-గజ్వేల్, నమస్తే తెలంగాణ

మహిళల పంతం.. దక్కిన స్థలం

దుబ్బాక,నమస్తే తెలంగాణ : దుబ్బాక నగరపంచాయతీ పరిధి లచ్చపేటలో హనుమాన్ ఆలయం పక్కనగల స్థలంలో మహిళాభవన్ నిర్మించేందుకు అంగీకరించడంతో బుధవారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహిళాభవన్ స్థలంలో సమావేశం నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రామలింగారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. టీఆర్ఎస్ దుబ్బాక నగరపంచాయతీ మహిళా విభాగం అధ్యక్షురాలు దార్తిక భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో వారం రోజులుగా కొందరు మహిళాభవన్ నిర్మాణానికి అడ్డుకునేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యారని తెలిపారు. 40 మహిళా గ్రూపులున్నాయని, ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు మహిళా సంఘాలకు సంబంధించిన సమావేశాలు నిర్వహణకు ఎమ్మెల్యే సోలిపేట మహిళా భవన్ మంజూరు చేశారని తెలిపారు. మహిళలకు న్యాయం జరిగినందుకు గ్రామైక్యసంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నామని తెలిపారు. లచ్చపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే కొందరు నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇకపై వారి ఆటలు కొనసాగవని తేల్చి చెప్పారు. మహిళాభవన్‌కు ఎమ్మెల్యే రామలింగారెడ్డి రూ.10 లక్షలు మంజూరు చేయడంతో పాటు ఎస్సీలకు 20 డబుల్ బెడ్‌రూంఇండ్లతో పాటు అంబేద్కర్ భవన్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామైక్యసంఘం అధ్యక్షురాలు కొండ లక్ష్మీనర్సవ్వ, పెద్ది నాగలక్ష్మి, ఆర్పీలు పి.సునీత, ఈ.శ్యామల, మాజీ ఎంపీటీసీ బత్తిని రాజేశ్వరి, నాయకులు సిద్దనబోయిన పద్మ, పద్మ, తుమ్మ సావిత్రి తదితరులు ఉన్నారు.



మహిళా సంఘాల ఆధ్వర్యంలో సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

టెన్త్ విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



వెంకటయ్య

దుబ్బాక,నమస్తే తెలంగాణ : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మంగళవారం నుంచి అదనపు తరగతులు నిర్వహిస్తున్నట్లు దుబ్బాక ఎంఈవో వెంకటయ్య తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తరగతులుంటాయన్నారు. కలెక్టర్ టెన్త్ విద్యార్థులకు స్నాక్స్(అల్పాహారం) కోసం నిధులు కేటాయించారని తెలిపారు. మంగళవారం నుంచి మండలంలోని 18 ప్రభుత్వ పాఠశాలలో స్నాక్స్ అందించాలని హెచ్ఎంలను ఆదేశించామన్నారు.

కూడవెల్లి జాతరకు టెండర్ల నిర్వహణ



శంకర్

దుబ్బాక, నమస్తే తెలంగాణ : కూడవెల్లి రామలింగేశ్వర దేవాలయం వద్ద మాఘ అమావాస్య సందర్భంగా ఈ నెల 11 నుంచి 20 వరకు జాతర కొనసాగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ ఏటా మాఘ అమావాస్య సందర్భంగా దేవాలయం వద్ద జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆలయం వద్ద 10 రోజుల పాటు జరిగే జాతరలో పలు దుకాణాల నిర్వహణకు టెండర్లు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు దేవాలయంలో టెండర్లు జరుగుతాయన్నారు. ఇందులో కొబ్బరి కాయల విక్రయం, నూనె గురుగులు, ప్యాలాలు, పుట్నాలు విక్రయం, పులిహోర, లడ్డుప్రసాదాల విక్రయం, వాహనాల పార్కింగ్‌లకు టెండర్లు ఉంటాయన్నారు. టెండర్లలో పాల్గొనేందుకు రూ.5వేలు ధరావతు చెల్లించాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ నాగారాణీమల్లేశం, ఎంపీటీసీ లక్ష్మీస్వామిగౌడ్, ఆలయ అర్చకులు కె.శ్రీనివాసశర్మలు ఉన్నారు.

మానవత్వాన్ని చాటిన జడ్పీటీసీ



లచ్చక్కకు స్వెట్టరు, బట్టలు అందజేస్తున్న దృశ్యం

దుబ్బాక టౌన్ : దుబ్బాకతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లపై తిరుగుతున్న లచ్చక్క (తెలంగాణ లచ్చక్క) పరిస్థితిని చూసి జడ్పీటీసీ ఏల్పుల గౌతమీమహేష్ మానవత్వాన్ని చాటారు. లచ్చక్కకు స్వెట్టర్‌తో పాటు చీరలు, దుప్పటి తదితర వస్తువులను కొనుగోలు చేసి అందజేశారు. ఇకపై లచ్చక్కకు నిత్యం అన్నం పెట్టాలని నిర్ణయించుకున్నారు. దీంతో పలువురు జడ్పీటీసీ దంపతులను అభినందించారు. కాగా తెలంగాణ లచ్చక్క టీఆర్ఎస్ పార్టీకి సుపరిచితురాలు. ఎక్కడ సభ జరిగినా, ఏ కార్యక్రమం నిర్వహించినా అందరి కంటే ముందు ప్రత్యక్షమై జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ పార్టీ శ్రేణుల్లో హుషారు కలిగించేది. ప్రతిపక్షాలు అంటే లచ్చక్కకు చెప్పరాని కోపం. ఎమ్మెల్యే రామలింగారెడ్డిని ఎవరైనా పల్లెత్తు మాట అన్న ఊరుకోదు. మంత్రి హరీశ్‌రావు సైతం ఏం లచ్చక్క బాగున్నావా అంటూ పలకరించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

టీపీటీఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

తొగుట : టీపీటీఎఫ్ క్యాలెండర్‌తో పాటు డైరీని మంగళవారం తొగుట మండల వనరుల కేంద్రంలో ఎంఈవో యాదవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పన్యాల జనార్దన్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు జి.పరమేశ్వర్‌రెడ్డి, పృథ్వీధర్‌రావు, శ్రీనివాస్, కృష్ణమోహన్, బ్రహ్మచారి, షేక్ మజార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానించిన టీఆర్ఎస్వీ నేతలు

మిరుదొడ్డి : భూంపల్లి ఎస్ఐ బి.శ్రీనివాస్ ప్రభుత్వం సీఐగా ప్రమోషన్ కల్పించింది. మంగళవారం దుబ్బాక నియోజకవర్గం టీఆర్ఎస్వీ కన్వీనర్ పాపని సురేశ్ గౌడ్ భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో బదిలీపై వెళ్లనున్న శ్రీనివాస్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



భూంపల్లి ఎస్ఐ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న టీఆర్ఎస్వీ నేతలు

టీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం

మిరుదొడ్డి : రాష్ట్రంలోని పేద ప్రజలకు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా క్షేత్ర స్థాయిలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలతోనే సరైన న్యాయం జరుగుతుందని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపురెడ్డి అన్నారు. మంగళవారం ధర్మారం గ్రామంలో నిర్మాణ పనులు కొనసాగుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతోనే నిరు పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి పథకాలను నాటి ప్రభుత్వాలు ప్రవేశ పెట్టితే కొంత వరకు పేదరికం తొలగి పోయేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దార స్వామి, టీఆర్ఎస్ నేతలు రంగనమైన మైసయ్య, సుంకరి లింగం, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మిరుదొడ్డి : మోతె గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ నిర్మాణ కర్త రాయచూరి భాస్కర్ రావు పంతులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాపర్తి కృష్ణమూర్తి, దుర్గారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి



మాట్లాడుతున్న మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఏల్పుల స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, టీఆర్ఎస్ నాయకులు

తొగుట : తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కష్టాలు దూరమయ్యాయని మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఏల్పుల స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్యలు తెలిపారు. మండలంలోని తుక్కాపూర్ ఎక్స్‌రోడ్‌లో విలేకరులతో మాట్లాడారు. కరెంటు కష్టాలను ముఖ్యమంత్రి కేసీఆర్ కనుమరుగుచేసి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చి రైతు బాంధవుడిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. రైతాంగానికి సీఎం చేస్తున్న సేవలు ఎన్ని ఏళ్ల గడిచినా మరువలేరన్నారు. వచ్చే రోహిణి కార్తి నుంచి ఏటా ఎకరాకు రూ.8వేలు అందిస్తూ చేపట్టే కార్యక్రమం రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. 24గంటల కరెంటును సద్వినియోగం చేసుకోవాలని ఇష్టారీతిగా వాడితే భూగర్భ జలాలు క్షీణించి తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని వారు కోరారు. కొత్త సంవత్సరం సందర్భంగా తెలంగాణ అంతటా 24 గంటల కరెంటు సరఫరా చేయడంపై వారు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరి మల్లారెడ్డి, గోవర్ధనగిరి సర్పంచ్ తౌయేటి ఎల్లం, నాయకులు గంటా రవీందర్, కలీమొద్దీన్, గడీల లక్ష్మారెడ్డి, రమేష్, బండారి స్వామిగౌడ్, సుతారి రాంబాబు, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి గ్రస్తులతో ప్రేమగా మెలగాలి



మిరుదొడ్డి : వైద్య సిబ్బందికి సూచనలు చేస్తున్న వైద్యుడు మంద బాబు



దౌల్తాబాద్ : మాట్లాడుతున్న వైద్యాధికారి రమాదేవి


మిరుదొడ్డి : ప్రభుత్వ దవాఖానకు విచ్చేసే వ్యాధి గ్రస్తులతో వైద్య సిబ్బంది ప్రేమతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని మిరుదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మంద బాబు సూచించారు. మంగళవారం మిరుదొడ్డి పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో దీర్ఘ కాలిక వ్యాధులు బీపీ, షుగర్‌తో పాటు క్యాన్సర్ ఉన్న వారిని గుర్తించి పేర్లు నమోదు చేసుకొని నివేదికలు తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ దవాఖానలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరమైన ఇబ్బందులను తొలగించుకోవాలని కోరారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసూతి చేయించుకుంటే రాష్ట్ర ప్రభుత్వం వారికి రూ.16 వేల విలువ చేసే కేసీఆర్ కిట్టుతో పాటు, ఆడ బిడ్డ జన్మిస్తే రూ.13వేలు, మగ బిడ్డ జన్మిస్తే రూ.12 వేలను అందజేస్తుందన్నారు.

వైద్యపరీక్షలు తప్పనిసరి

దౌల్తాబాద్ : గ్రామాలలో 30సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని దౌల్తాబాద్ ఇన్‌చార్జి పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ రమాదేవి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్‌లో గ్రామస్థాయి అధికారులు, వైద్యసిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బీపీ, షుగర్ లాంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని దానిని ఉద్దేశించి ప్రభుత్వం వైద్య పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 4నుంచి 27వ తేదీ వరకు ప్రతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు తీసుకొని వచ్చి ఆయా గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో వెంకట్‌రెడ్డి, ఎంఈవో నర్సవ్వ, ఎంపీటీసీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నిరంతర కరెంట్.. సాహసోపేత నిర్ణయం

- కోటిమందికి జీవనోపాధి.. కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై టీఆర్‌ఎస్‌లో చేరికలు
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

మద్దూరు : రాష్ట్రంలోని కోటిమందికి జీవనోపాధిని కల్పించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏఆర్ గార్డెన్‌లో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు టీఆర్‌ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ.. కోటిమందికి జీవనోపాధిని చూపాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ అనేక పథకాలకు రూపకల్పన చేస్తుండగా.. కోదండరాం లక్ష ఉద్యోగాలు అంటూ కొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. 30 లక్షల మంది గొల్లకుర్మలకు 75 శాతం రాయితీపై గొర్రెలను పంపిణీ చేయగా, 40 లక్షల మంది మత్స్యకారులకు వంద శాతం రాయితీతో చెరువుల్లో చేపపిల్లలను వదలినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులకు నిర్మిస్తుండడతోపాటు మిషన్ కాకతీయ ద్వారా పెద్దఎత్తున చెరువుల పునరుద్ధరణ చేపట్టడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటిని ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచితంగా కరెంట్‌ను సరఫరా చేసేందుకు ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందన్నారు.

లద్నూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి ఏడాదిలోపు మండలంలోని అన్నిగ్రామాలకు సాగునీరిచ్చే బాధ్యత తనపై ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు టీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో నూతనంగా చేరినవారిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచారు. అనంతరం 42 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి చెక్‌లను అందజేశారు.

టీఆర్‌ఎస్ పార్టీలో భారీగా చేరికలు..

కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు బండి చంద్రయ్య ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ పెద్దఊట్ల భూపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎడవెల్లి చంద్రారెడ్డి, చిల్వూరి భూపతిరెడ్డి, వెల్ది గోపాల్‌రెడ్డి, బంటు వెంకటయ్య, నేతలు రామోజు నాగభూషణం, చిలుముల భాస్కర్, నల్ల బాల్‌రెడ్డి, క్షీరసాగర్ విజయ్‌కుమార్, రాజేశం, పెంటోజీ, భూర్గు రాజు, కొండ అంజయ్యతోపాటు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలకు చెందిన 500 మంది ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీయాదగిరి, కొమురవెల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, చేర్యాల జడ్పీటీసీ సుంకరి సరితామల్లేశం, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బర్మ రాజమల్లయ్య, సూర్న ఐలయ్య, కురుమ సంఘం మండల అధ్యక్షుడు మేక సంతోష్ ఉన్నారు.


సమావేశానికి హాజరైన నేతలు, కార్యకర్తలు


పార్టీలో చేరినవారికి గులాబీ కండువాను కప్పుతున్న ఎమ్మెల్యే

'ఎన్ఎంసీ' బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



జాతీయ మెడికల్ కౌన్సిల్ బిల్లు వ్యతిరేక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎంఎస్ సభ్యులు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన జాతీయ మెడికల్ కౌన్సిల్ బిల్లును వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ ఆసోషియేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తం గా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిద్దిపేట జిల్లా ఐఎంఎ ప్రతినిధులు బాస్కర్‌రావు, చంద్రారెడ్డి, రాజు, రవికాంత్, తిరుమల్‌రెడ్డి, రాంచందర్ రావు, గాయత్రి, రమాదేవి, సుగుణ, గణేశ్ తదితరులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జనని కాంప్లెక్స్ శాఖ, సిద్ధిపేట్ జిల్లా

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం) రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

అది అలా ఉండగా దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జనని కాంప్లెక్స్ శాఖ, సిద్ధిపేట్ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే చట్టం యొక్క సెక్షన్ 13(2)తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **తేది : 21-10-2017 గల డిమాండ్ నోటీసు** జారీ చేసి దిగువ రుణగ్రహీతకు దానిని పంపిణీ చెయ్యడం జరిగింది :

రుణగ్రహీత/లు & హామీదారు/ల పేరు : 1) శ్రీమతి బట్టు మంజుల, భర్త : బట్టు భాస్కర్ రెడ్డి, చిరునామా : 1) ఇ.నం. 12-4-98/4, ఖాదర్‌పుర, సిద్ధిపేట్ టౌన్ & మండలం, సిద్ధిపేట్ జిల్లా. **చిరునామా** : 2) ఇ.నం. 2-17, లింగారెడ్డి పల్లె గ్రామం, సిద్ధిపేట్ మండలం మరియు జిల్లా. **హామీదారు: శ్రీ బట్టు భాస్కర్ రెడ్డి, తండ్రి : శ్రీ బట్టురాం రెడ్డి, చిరునామా** : 2-17, లింగారెడ్డి పల్లె గ్రామం, సిద్ధిపేట్ మండలం మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం. **A/c No: 62388831341, 62388836076**

రుణబకాయి రూ. A/c No: 62388831341 రూ. 10,39,667/- + A/c No: 62388836076 రూ. 11,256/- పూర్తి మొత్తం =తేది : 21-12-2017 నాటికి రూ. 10,50,923+వర్తించబడు చార్జీలు+ఖర్చులు.

ఆస్తి షెడ్యూలు : సిద్దిపేట S.R.O. వద్ద మరియు రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3526/2010 తేది 12-11-2010 ప్రకారం **శ్రీమతి బట్టు మంజుల,** భర్త : బట్టు భాస్కర్ రెడ్డికి **చెంది ఉండి** సిద్ధిపేట్ జిల్లా, సిద్ధిపేట్ టౌన్ & మండలం, వడ్డెర వాడ, టీచర్స్ కాలనీ వద్ద 308.98 చ.గ.ల ఏరియా విస్తీర్ణం కలిగి బ్లాక్-1, సర్వే నం. 2024 పరిధిలో నిర్మించబడిన ఇల్లు మొత్తం మరియు **సరిహద్దులు : ఉత్తరం** : మూర్తి మహేందర్ రెడ్డి యొక్క ఓపెన్ ప్లేస్, **దక్షిణం** : 18' అ||వె|| రోడ్, **తూర్పు** : కొనుగోలుదారు & మూర్తి మహేందర్ రెడ్డి 12' అడుగుల రోడ్, **పడమర** : చిన్న ఎల్లయ్య మరియు ఇతరుల ఓపెన్ ప్లేస్.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తుల్ని **తేది : 28-12-2017న స్వాధీనం చేస్కోవడం** జరిగిందని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పై **నోటీసు నందు నిర్దిష్టపరచిన మొత్తం కొరకు A/c No: 62388831341 రూ. 10,39,667/- + A/c No: 62388836076 రూ. 11,256/-, తేది : 21-10-2017 నాటికి పూర్తి మొత్తం రూ. 10,50,923/- (రూపాయలు పది లక్షల యాభై వేల తొమ్మిది వందల ఇరవై మూడు మాత్రమే)+ఒక వేళ ఏవేని తిరిగి చెల్లించిన మొత్తాలను మినహాయించి వర్తించబడు విధంగా సదరు మొత్తంపై వడ్డీ+చార్జీలు+ఖర్చులు కలిపి సదరు బకాయి మొత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జనని కాంప్లెక్స్ శాఖ, సిద్ధిపేట్ జిల్లా** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీతని/హామీదారుని మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

తేది : 28-12-2017 **అధీకృత అధికారి,**
ప్రదేశం : సిద్ధిపేట్ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

నేటి నుంచి పోలీసు చట్టం అమలు..



సిద్దిపేట టౌన్ : సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో నేటి నుంచి ఈ నెల 31 వరకు పోలీసు చట్టం అమలులో ఉంటుందని పోలీసు కమిషనర్ శివకుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలీసు చట్టం అమలులో ఉన్నందున ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిషేధించినట్లు చెప్పారు. ముందస్తు అనుమతులు తీసుకుని.. సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలని సూ చించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సీపీని కలిసిన వివిధ శాఖల అధికారులు


సీపీ శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వివిధ శాఖల అధికారులు

సిద్దిపేట టౌన్ : సిద్దిపేట పోలీసు కమిషనర్ శివకుమార్‌కు వివిధ జిల్లా శాఖల అధికారులు మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో కలిసి, నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. సీపీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ విజయభాస్కర్‌రెడ్డి, రవాణా శాఖ అధికారి రామేశ్వర్‌రెడ్డి, జిల్లా నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, సెక్రటరీ రాజేశం, టీఎన్జీవో అర్బన్ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, రూరల్ అధ్యక్షుడు అహ్మద్, జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేందర్, పోలీసు కమిషనరేట్ కార్యాలయ ఏవో సూపరింటెండెంట్లు, హోంగార్డులు, వారి కుటుంబీకులు, అడిషనల్ డీసీపీలు ప్రభాకర్, నర్సింహారెడ్డి, ఏవో ఈశ్వర్, సూపరిండెంట్ రామారావు, వెంకటేశం, మోహనప్ప, అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10606

★ MNC బ్యాంక్ రిక్రూట్‌మెంట్, Qly : M.Tech, B.Tech, M.Com, MBA, B.Com, Any Degree, email. hr.anudeep4@gmail.com, Contact : Cell : 9030772421
KMM

OLD AGE HOME

★శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు||లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hydలో. Ph: 9666888934/ 9666888932
NT-194982

ఉద్యోగ ప్రకటన

★ఉద్యోగాలు: Govt. Reg. సంస్థలో మీ సొంత మండలాల్లో D.O. ఉద్యోగాలకై 10th to డిగ్రీ స్త్రీలు/పురుషులు కావలెను. జీతం: 10వేలు ఉద్యోగం గ్యారంటీ వెంటనే ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి శ్రీబాలాజి గ్రూప్స్. హన్మకొండ, Wgl. Cell: 9989452173
NTW-560

వెంటనే కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189828

SEX POWER FULL

★ఆదివాసీ ఆయుర్వేద వన మూలిక నవయవ్వన అద్భుత దివ్య ఔషధం రతిసంభోగంలో అతి శక్తికల్గించును, లింగం ధృడంగా వుండును. వీర్యం గట్టిపడి స్థంభించును, వయస్సుపైబడిన వారు సైతం వాడవచ్చును. Ph: 9030102200, 9989274075.
NT-195125

CHANGE OF NAME

★I, RODDA BHOOMAIAH, S/o. Subhash, Qualification : Intermediate, Shall Hence forth the known as RODDA NAVEEN KUMAR, S/o. Subhash for the purpose of correction of wrong entries occurred in School records due to parental mistakes due to human astrology/ Numerology/Marriage.
NT-00

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందుతగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GST

ప్రకటనదారులకు గమనిక

01-07-2017 నుండి ప్రతి ప్రకటన పై GST (Goods and Service Tax) అదనం.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జననీ కాంప్లెక్స్ శాఖ, సిద్దిపేట జిల్లా

స్వాధీనతా ప్రకటన *(లాంఛనప్రాయం)* **రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జననీ కాంప్లెక్స్ శాఖ, సిద్దిపేట జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ రుణగ్రహీతను కోరుతూ **13-09-2017 తేది గల డిమాండ్ నోటీసును** జారీ చేశారు మరియు రుణగ్రహీతకు అందచేశారు :

రుణగ్రహీత/లు & హామీదారు/ల పేరు : M/s. రేణుక వెల్డింగ్ వర్క్స్ ఇంజినీరింగ్ & గ్రికల్చర్, ప్రాతినిథ్యం వహిస్తున్న దాని యజమాని – శ్రీ మొగిలి రవి తండ్రి శ్రీ బాల్ రాజు a) ఇం.నం. 10-4-52/1, నర్సాపుర, సిద్దిపేట, **b)** వ్యాపార చిరునామా : సర్వే నం. 90, ఇం.నం. 20-104/18 దగ్గర, లింగారెడ్డి పల్లి, రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర, సిద్దిపేట నుండి సిరిసిల్లకు వెళ్ళే మెయిన్ రోడ్ ప్రక్కన, **ఖాతా నం. 62438751244 & 62440652884**

బకాయి మొత్తం ఖాతా 62438751244 రూ. 3,84,552/- + ఖాతా 62440652884 రూ. 2,13,183/- = తేది :21-12-2017 నాటికి మొత్తం రూ. 5,97,735/- + చార్జీలు + ఖర్చులు.

చర/స్థిరాస్తి వివరణ

(కుదువపెట్టిన ఆస్తులు అనగా డాక్యుమెంట్లలో తెలుపబడిన స్టాక్స్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కన్జ్యూమబుల్ స్టోర్స్ & స్పేర్స్ మరియు కుదువపెట్టబడిన మూవబుల్ ప్లాంట్ & మెషినరీ మొ. వాటితోసహా ప్రస్తుత ఆస్తులు అన్నింటిని తెలుపగలరు) (షెడ్యూల్ "B")

ప్రాథమిక సెక్యూరిటీ : M/s. రేణుక వెల్డింగ్ వర్క్స్ ఇంజినీరింగ్ & గ్రికల్చర్

స్టాక్స్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కన్జ్యూమబుల్ స్టోర్స్, స్పేర్స్, వాహనాలు, కుదువపెట్టబడిన మూవబుల్ ప్లాంట్ & మెషినరీ మరియు ఇతర స్థిరాస్తులు మొ.వాటితోసహా ప్రస్తుత ఆస్తులన్నీ.

పార్ట్ – II : (తనఖా డాక్యుమెంట్స్/డీడ్స్‌కి రిఫరెన్స్ కలిగిన డాక్యుమెంట్లలో తెలిపిన విధంగా బ్యాంక్‌కి తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరాలను తెలుపగలరు) (షెడ్యూల్ "B")

ఆస్తి షెడ్యూల్ : SRO ఎట్ సిద్దిపేట, నమోదిత సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 3929/2014, తేది : 02-09-2014 ప్రకారం బ్యాంక్‌కి తనఖాపెట్టిన 185-45 చదరపు గజాల మొత్తం విస్తీర్ణపు ఏరియా, ప్లాట్ నం. 1 (భాగం) & 2 (భాగం) & 3 (భాగం)తో ఇంటి నం. 20-104/18 దగ్గర సర్వే నం. 90లో గల సిద్దిపేట, ప్రశాంత్ నగర్, లింగారెడ్డి పల్లి వద్ద గల స్థిరాస్తి మరియు దానిపై నిర్మించిన ప్లాంట్ & మెషినరీ యావత్తు **మరియు సరిహద్దులు : ఉత్తరం :** మొగిలి బాల్‌రాజు మరియు మొగిలి ఎల్లవ్వల ప్లాట్ నం. 1, 2, 3 భాగాలు & ఖాళీ ప్రదేశం, **దక్షిణం :** 21 అడుగుల వెడల్పు రోడ్, **తూర్పు :** సిద్దిపేట నుండి సిరిసిల్లకు వెళ్ళే PWD రోడ్, **పశ్చిమం :** ప్లాట్ నం. 04.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి పైన వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **28-12-2017న స్వాధీనం చేసుకున్నారని** రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తులతో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పై **నోటీసులో తెలిపిన బకాయి మొత్తం ఖాతా 62438751244 రూ. 3,84,552/- + ఖాతా 62440652884 రూ. 2,13,183/- = 21-12-2017 నాటికి మొత్తం రూ. 5,97,735/-(రూపాయలు ఐదు లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల ముప్పై ఐదు మాత్రమే) + తిరిగి చెల్లించిన మొత్తాలు ఏవైనా ఉంటే, అవి తగ్గించుకుని వర్తించు విధంగా దానిపై వడ్డీ+ చార్జీలు + ఖర్చుల** కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జననీ కాంప్లెక్స్ శాఖ, సిద్దిపేట జిల్లా** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

తేది: 28-12-2017 **అధీకృత అధికారి**
ప్రదేశం: సిద్దిపేట **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

Find the value of 13_{c_r}?



10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots \ldots nc_r x^{x-2} \cdot a^2 + \cdots . + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots + (-1)^r x^r + \ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^2 + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots \infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!} \ldots \frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots \infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots . \infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots . + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots \infty$

2 Marks

1) If 22_{c_r} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{c_r}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{C_{\frac{n}{2}}}$]

i.e., $22c = 22_{c_r}$

$\frac{22^{11}}{2_1}$

$22c_{11} = 22_{c_r}$

$[n_{c_r} = n_{c_s}$ then $[r = s]]$ $\boxed{11 = r}$

$\therefore$ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13 \times 12^6}{2_1 \times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4 \times 9 = 36$

$\because$The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1 + \frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

$\therefore$ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{I_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1 x + C_2 x^2 + \ldots + C_n x^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_1 2 + C_2 2^2 + \ldots\ldots + C_n 2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots\ldots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots \ldots + a_{2n}$

Sol: Let $(1 + x + x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots\ldots + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots\ldots + a_{2n} \ldots\ldots\ldots\ldots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots\ldots + a_{2n} \ldots\ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots . + a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots . + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2 \cdot {}^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503} \cdot 2$

$= (17-1)^n \cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17\text{-}1) . 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1} 17^2)\text{-}2$

$= 17[2({}^nC_0 \cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17)] \text{-}2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

$\therefore$ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term $21\ C_{2r} + 3$.Now the coefficient of $(3r+4)^{th}$ term $21\ C_{3r} + 3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21\ C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 $\therefore$ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots . \ldots\ldots\ldots \infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots \infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots \infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2[nd] and 4[th] terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\, a^{n-r} x^x$

2[nd] term = $T_2 = T_{1+1} = {}^nC_1\, a^{(n-1)} x^x = 240$ ....(1)

3[rd] term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$....(2)

4[th] term = $T_4 = T_{3\text{-}1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2} \times a^{-1} \times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots . (iv). \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3} \times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right] \times \left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv) \frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r[th] , (r+1)[th] and (r+2)[rd] term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r + 1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

తూకాల్లో మోసాలకు అడ్డుకట్ట..

- అందుబాటులోకి ఎలక్ట్రానిక్ తూకాలు
- ఆసక్తి చూపుతున్న వ్యాపారులు, ప్రజలు
- గ్రామాల్లో పెరుగుతున్న అవగాహన

సిద్దిపేట టౌన్ : ఆధునిక సమాజంలో వస్తువులు విక్రయించే వారు, వినియోగించే వారి శైలిలో అనేక మార్పులు వస్తున్నాయి. గతంలో ఏదైనా వస్తువు కొనుగోలు చేసే సమయంలో మనకు డబ్బును బట్టి తరాజు ద్వారా తూకం వేసి ఇచ్చేవారు. ఒక పరిణామంలో వస్తువులు తీసుకోవాల్సి వస్తే చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. దానికి ప్రత్యామ్నాయంగా మనం తక్కెళ్లను వినియోగిస్తున్నాం. అనాదిగా వీటిని వాడుతున్నాం. కూరగాయల నుంచి కిరాణ దుకాణం, ట్రేడర్స్, ఆయిల్ మిల్లు, రైస్‌మిల్లు, బంగారు దుకాణాలు, బియ్యం, వడ్ల కొనుగోలు కేంద్రాలు తదితర వాటిని తూకాలు వేసి వాటిని కొనుగోలు చేస్తాం. దీని ద్వారా సరైన తూకం వేయడంలో తేడాలు రావడంతో వినియోగదారుడు, వ్యాపారికి ఎంతో కొంత నష్టం వాటిల్లేది. దీంతో పాటు సమయం కూడా వృథా అయ్యేది. చిన్నపాటి వస్తువులు కొనుగోలు చేసినప్పుడు పెద్దగా నష్టం జరగకపోయేది. అదే ఖరీదైన వస్తువులు కొనుగోలు చేసినప్పుడు మాత్రం కొనుగోలుదారుడు తీవ్రంగా నష్టపోతున్నాడు. ప్రధానంగా రైతులు పెద్ద కాంటల ద్వారా చిన్న చిన్న పొరపాట్లతో రైతులు నష్టపోయేవారు.


గ్రామాల్లో మొన్నటిదాక వినియోగంలో ఉన్న బాట్లు, చేతి తరాజు


సంతలో కూరగాయలను కొలిచే తరాజు (ఫైల్)

ఆధునిక కాంటాలతో మోసాలకు చెక్...

కాలానుగుణంగా తూకం వేయడంలో అనూహ్యంగా మార్పు చోటుచేసుకుంది. కంప్యూటర్ కాలంలో అనాదిగా వస్తున్న తూకాలు, బాట్ల వినియోగం ఇప్పుడు తగ్గింది. కొంతకాలంగా బాట్లు, తక్కెళ్ల ద్వారా కొనుగోళ్లు జరిగేవి. కానీ, ఆధునిక తూకాలు అందుబాటులోకి రావడంతో పాత తక్కెళ్లు, బాట్లు మాయమవుతున్నాయి. పాత వాటితో పోల్చితే వీటి ద్వారా లావాదేవీలు సులువుగా చేయవచ్చు. విలువైన బంగారం తూకం వేయాలన్న, భారీ స్థాయిలో రైతులు ధాన్యం తూకం వేయడానికైనా చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. ఎలక్ట్రానిక్ తూకాలు అందుబాటులోకి వచ్చాక వినియోగదారుడు, కొనుగోలుదారుడు సంతోషంగా ఉన్నాడు. ఇటీవల ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో సైతం ఎలక్ట్రానిక్ పరికరాల తుకాలను అందించింది. మోసాలకు చెక్ పడుతుండడంతో అందరూ ఎలక్ట్రానిక్ తూకాల వైపే మొగ్గు చూపుతున్నారు.


ప్రస్తుతం వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాంట


గతంలో వినియోగించిన కాంట

జేసీ, డీఎస్‌వోను కలిసిన డీలర్లు


జేసీ, డీఎస్‌వోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రేషన్ డీలర్లు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రేషన్ డీలర్ల జిల్లా అసోసియేషన్ సభ్యులు మంగళవారం జేసీ పద్మాకర్, డీఎస్‌వో వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులను కలిసినవారిలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు వంగరి నాగరాజు, పద్మ, నాగరాజు, వంశీకృష్ణ, లక్ష్మి, శ్రీనివాస్, మధు ఉన్నారు.

మానసిక వికలాంగులకు చేయూతనివ్వాలి

- అభయజ్యోతి కేంద్రంలో నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ
- పుట్టిన రోజు సందర్భంగా దాత చింత రాజు వితరణ

సిద్దిపేట అర్బన్ : సంపాదించిన దాంట్లో ఎంతో కొంత మొత్తాన్ని అత్యంత ధీనస్థితిలో ఉన్న నిరుపేదలు, మానసిక వికలాంగులకు చేయూతనిచ్చేలా సహాయం చేయాలని దాత చింతరాజు అన్నారు. తన 47వ పుట్టిన రోజు సందర్భంగా సిద్దిపేటలోని అభయజ్యోతి మానసిక పాఠశాల, వృత్తివిద్య శిక్షణ కేంద్రంలోని వికలాంగులకు మంగళవారం నోట్‌బుక్స్, పెన్నులు తదితర వస్తువులను అందించారు. అదే విధంగా చక్కని భోజనాన్ని పెట్టారు. తన పుట్టిన రోజు వేడుకలను వికలాంగుల మధ్య జరుపుకున్నారు. కేంద్రం ఆవరణలో సుమారు 20 గులాబి మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చింత రాజు మాట్లాడుతూ.. సంపాదించడం గొప్ప కాదని.. సంపాదించిన దాంట్లో కొంత పేదలకు సహాయం చేయడమే గొప్ప అన్నారు. పుట్టిన రోజు వేడుకలను హంగు, ఆర్బాటలతో జరుపుకోవడం తనకు ఇష్టం లేదన్నారు. మానసిక వికలాంగులు, పేద విద్యార్థుల మధ్య తన పుట్టిన రోజు గడుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ప్రాణంగా కాపాడాలన్నారు. అభయ జ్యోతి పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున ప్లాంటేషన్ చేయించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీఎం కేసీఆర్ సన్నిహితులు బెమ్మెర వెంకటేశం, సివిల్ సప్లై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ షాహద్ అలీ, నల్ల నాగరాజు, చింత భాస్కర్, బెమ్మెర శ్రీనివాస్, ప్రసాద్, చింత శ్రీను, అభయజ్యోతి నిర్వాహకుడు జోజి పాల్గొన్నారు.


అభయజ్యోతి పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న రాజు

సీఎం, మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన..
విద్యుత్‌శాఖ కార్మికులు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : రైతులకు 24 గంటల కరెంట్, విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్స్ ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు పయ్యావుల పర్శరాములు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు, రైతులకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారన్నారు. ఏ రాష్ట్రంలోను ఇప్పటి వరకు సాధ్యం కానీ 24 గంటల విద్యుత్‌ను సీఎం కేసీఆర్ సు సాధ్యం చేశారన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు నారాయణ, వెంకటేశం, బాబా, రాజు, కనకయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత ఆరోగ్య వైద్యశిబిరం

సిద్దిపేట రూరల్ : మండల పరిధిలోని నారాయణరావుపేటలో గ్రామపంచాయతీ, మ్యాక్స్‌క్యూర్ హైదరాబాద్ వైద్యశాల సంయుక్తంగా బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల ప్రతినిధి రాజేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు. వైద్యశిబిరంలో కార్డియాలజిస్ట్ వైద్యులతో ఉచితంగా బీపీ, ఆర్‌బీఎస్, ఇసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9100532524, 8374767791 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

సిద్దిపేట రూరల్ : రైతులు పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ సిబ్బంది రాజేశ్ సూచించారు. మండలంలోని రాంపూర్‌లో మంగళవారం 207 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది స్వామి, కుంటయ్య, రైతులు పాల్గొన్నారు.

కోమటి చెరువును పరిశుభ్రంగా ఉంచాలి

- మున్సిపల్ చైర్మన్ రాజనర్సు
- వివిధ అభివృద్ధి పనుల పరిశీలన

సిద్దిపేట అర్బన్ : స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా కోమటి చెరువుపై చెత్త పడేయకుండా సందర్శకులకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బందికి చైర్మన్ రాజనర్సు సూచించారు. మంగళవారం కోమటి చెరువుపై వేసిన చెత్తాచెదారాన్ని శుభ్రపరిచారు. అనంతరం సందర్శకులకు చెత్త వేయకుండా అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ.. కోమటి చెరువు పర్యాటక ప్రాంతమైనందున పర్యాటకులు దీనిని పరిశుభ్రంగా ఉండేలా సహకరించాలన్నారు. త్వరలోనే పిల్లల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న అడ్వెంచర్ పార్కును అందుబాటులోకి తేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, స్వచ్ఛ సర్వేక్షణ్ నోడల్ అధికారి లక్ష్మణ్, మంత్రి ఓఎస్డీ బాల్‌రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.


స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్


అడ్వెంచర్ పార్కు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు..


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది

కలెక్టర్‌కు పెట్రోలు బంక్‌ల యజమానుల
న్యూ ఇయర్ శుభాకాంక్షలు



సిద్దిపేట అర్బన్ : నూతన సంవత్సరం పురస్కరించుకొని సిద్దిపేట పెట్రోలు బంక్‌ల యజమానులు కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డికి, జాయింట్ కలెక్టర్ పద్మాకర్‌లకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్, జేసీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసినవారిలో మంతెన జ్యోతీరాజ్‌నరేందర్, సురేశ్, ఆరేటి రమేశ్, రమాకాంత్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న అదనపు పోలీస్ కమిషనర్ బాబురావు

కొండపాక: ప్రతి విద్యార్థి విజ్ఞానంతో పాటు నైపుణ్యాన్ని సాధించాలని అదనపు పోలీస్‌కమిషనర్ బాబురావు అన్నారు. కొండపాక వేద ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాల్యం అత్యంత మధురమైనదన్నారు. తమ చిన్ననాటి సంఘటనలు విద్యార్థులతో చెప్పుకుంటూ గత స్మృతులను నెమరువేసుకున్నారు. బాల్యంలో విద్యార్థి దశ ముఖ్యమైనదని నిజమైన ఆనందం, విద్యకు పునాది అక్కడే దొరుకుతాయన్నారు. చదువు ఒక్కటే కాకుండా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాన్ని సాధించేలా విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ఇష్టాలను గమనించి వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలని కోరారు. కొత్త సంవత్సరం సందర్భంగా జీవితానికి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడాలని సూచించారు. అబ్దుల్‌కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. రంగవళ్లులతో పాఠశాల ప్రాంగణమంతా నిండిపోయింది. విద్యార్థులు ప్రదర్శించిన బాహుబలి నాటకం అందరినీ కడుపుబ్బా నవ్వించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ కిరణ్, మేనేజర్ మాధవీలత, శైలజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న అదనపు పోలీస్ కమిషనర్ బాబురావు

ఎంపీని కలిసిన సర్పంచ్‌లు



ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్‌లు

గజ్వేల్‌రూరల్: మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, పిడిచెడ్ సర్పంచ్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో సర్పంచ్‌లు పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా సర్పంచ్‌లను గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి, పార్టీ కార్యకర్తల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీని కలిసిన వారిలో సర్పంచ్‌లు కొమురయ్య యాదవ్, సత్యనారాయణ, లహరి దుర్గారెడ్డి తదితరులున్నారు.

పది విద్యార్థులకు అల్పాహారం..



అల్పాహారాన్ని అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

గజ్వేల్‌టౌన్: ప్రతి రోజు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్న సందర్భంగా సాయంత్రం సమయంలో ఆలస్యం జరుగుతుండడంతో భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశానుసారం నేటి నుంచి 50రోజుల పాటు విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తున్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం సాయంత్రం అల్పాహారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీమొద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కరీమొద్దీన్ మాట్లాడుతూ వందశాతం పది ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తునానమని, లక్ష్యానికి చేరుకునే విధంగా ఉపాధ్యాయులను కృషి చేస్తూ నిరంతరం ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం వందశాతం ఫలితాలు సాధిస్తామన్నారు. నేటి నుంచి ప్రారంభించిన అల్పాహారాన్ని 50రోజుల పాటు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కనకయ్య, అజయ్, రామకృష్ణశర్మలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రెండు బర్రెలు మృతి



మృతి చెందిన గేదె

వర్గల్: మండల పరిధిలోని సీతారాంపల్లి గ్రామ శివారులో ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో రెండు గేదెలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సిరబోయిన మల్లేశం సోమవారం రాత్రి తన వ్యవసాయ క్షేత్రం వద్ద గేదెలను కట్టేసి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలోనే గేదెలు తాడును తెంపుకొని వెళ్లగా సమీపంలో గల బోరుమోటార్ సర్వీస్ వైర్ తెగి కింద పడడంతో గేదెలు వాటికి తగిలి విద్యుత్ షాక్‌కు గురై రెండు గేదెలు అక్కడిక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదంలో మరో రెండు గేదెలు తప్పించుకున్నాయి. మృతి చెందిన గేదెల విలువ రూ. 80వేల వరకు ఉంటుందని, పాడి వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నానని, తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని మల్లేశం అధికారులను కోరారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ భాస్కర్, ఎంపీపీ

గజ్వేల్‌టౌన్: పట్టణంలోని ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద మంగళవారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎంపీపీ అధ్యక్షుడు చిన్నమల్లయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలో కొత్త మార్పులు తెస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు కూడా మరింతగా కృషి చేసి ప్రభుత్వ ఆశయంను నెరవేర్చడంలో ముందుండాలన్నారు. మూడేండ్ల కాలంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలతో తెలంగాణ విద్యార్థులు విదేశి విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో సునీత, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు బషీరోద్దీన్, పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు జయపాల్‌రెడ్డి, భాగ్యరెడ్డి, ఉపాధ్యాయులు శివశంకర్, రాజగోపాల్, జానకీరాంరెడ్డి, ఇంతియాజోద్దీన్, భాస్కర్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పాములపర్తిలో గ్రామ సభ

మర్కూక్: మండలంలోని పాములపర్తి గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలైన తాగునీరు, పారిశుద్ధ్యం అభివృద్ధి పనుల, తదితర అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో చర్చించారు. అనంతరం గ్రామంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలన కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రామపంచాయతీ ద్వారా సరఫరా చేసిన చెత్తబుట్టల్లోనే వేయాలని సూచించారు. గ్రామంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళకనకయ్య, ఎంపీటీసీ స్వప్నరాజేశ్, పంచాయతీ సెక్రటరీ వికాస్‌రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

కొండపాక: టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి చెందిన డైరీ, క్యాలెండర్‌లను సోమవారం ఆవిష్కరించారు. మంగళవారం మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సిరిసినగండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంలో టీపీటీఎఫ్ విశిష్ట కృషి చేస్తున్నదని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, భూపాల్, శ్రీనివాస్, సంజీవ్, ఈశ్వర్, శ్రీనివాస్, తిరుపతి, ఉమారాణి, విజయ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యుల నిరసన

గజ్వేల్‌టౌన్: ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ) బిల్లుకు వ్యతిరేఖంగా ఐఎంఏ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బ్లాక్‌డే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించగా అందులో భాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన వైద్యులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని వైద్యులు దవాఖానలకు ఉదయం నుంచి మూసి వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నరేష్‌బాబు, ఐఎంఏ గజ్వేల్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.పెంటాచారిలు మాట్లాడుతూ కొత్త బిల్లు వల్ల వృత్తిపై అవగాహన లేని వారు వైద్యరంగంలో యజమాయిషీ చేసే అధికారం లభిస్తుందన్నారు. దీంతో వైద్య వృత్తి మరింత వ్యాపారంగా మారుతుందని అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లుపై మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి లింగం, వైద్యులు చంద్రారెడ్డి, వాసవాచారి, మల్లయ్య, నాగమున్నెయ్య, రాజ్‌కుమార్, సాయినాథ్‌రెడ్డి, సాయి, శ్రీధర్, సురేశ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గజ్వేల్ వైద్యులు

మర్పడ్గ ఆలయంలో ప్రత్యేక పూజలు

కొండపాక: మండల పరిధిలోని మర్పడ్గ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో మంగళవారం ఆర్ద్రామహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకు గణపతిపూజ, స్వస్తివాచనంతో కార్యక్రమం ప్రారంభించారు. నవగ్రహ, నక్షత్ర దిక్పాలక స్థాపన రుద్ర కలుశ స్థాపన చేశారు. అనంతరం సంతాన మల్లికార్జున స్వామికి మహన్యాస పూర్వక విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. విజయదుర్గామాతకు విశేష పూజలు నిర్వహించి రుద్రహవనం, నవగ్రహ నక్షత్ర హవనం, దేవీ నవావరణ హోమం నిర్వహించారు. పూజల్లో గ్రామ పరిసరాల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



యాగం నిర్వహిస్తున్న పండితులు

వ్యాయామ ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ

కొండపాక: మండల వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కొండపాక మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీశ్‌ల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్పీ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాయమ విద్యార్థులకు మానసిక, శారీరక శక్తిని అందించేదని విద్యార్థులను మరింత శక్తివంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీహెచ్. మురళీధర్, పీఈటీలు పద్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

గజ్వేల్‌టౌన్: సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి 3న ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరిలు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రముఖ సంఘ సంస్కర్తలలో అత్యంత గొప్ప వారు సావిత్రిబాయి పూలేనని కొనియాడారు. బ్రిటీష్ పాలనలో నాటి ప్రజల స్థితిగతులు, విద్య, సాంఘీక దురాచారాలు, సతీసహగమనం, బాల్య వివాహాలు పూలేను కదిలించి సమాజాన్ని మార్చాలనే దృఢ సంకల్పంతో సావిత్రిబాయి పూలే చదువు నేర్చుకొని దళిత, బడుల, బలహీన వర్గాల పిల్లలకు చదువును నేర్పిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పు రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



చర్మసౌందర్యానికి.. 'పది' దివ్య ఔషధాలు

- మనిషి ఆరోగ్యానికి ఆయుర్వేదిక వైద్యం
- క్యాప్సికంతో కీళ్ల నొప్పులకు చెక్
- వాములో ఔషధ గుణాలెన్నో
- షుగర్ వ్యాధికి కరివేపాకులు
- కాకరలో బీటా కెరోటిన్ విటమిన్-1
- జ్ఞాపకశక్తిని పెంచే ఉసిరికాయలు
- నల్లబారిన చర్మానికి పసుపు, మిరియాలు
- చర్మ సౌందర్యానికి గోరింటాకు ఆకులు
- జీరాతో అజీర్ణం మటుమాయం



సిద్దిపేట హెల్త్: ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. మనం నిత్యం అహార విషయంలో నిబంధనలు పాటిస్తే రోగాలు దరిచేరవు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం వల్ల వచ్చే రోగాలను అదుపు చేసేందుకు ఔషధ గుణాలున్న ఆయుర్వేదిక్ పదార్థాలనే తినాలి. పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ సర్కార్ ఎన్నో కార్యక్రమాలను చేపడుతుంది. కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా పూర్తి స్థాయిలో నియంత్రణ జరుగడం లేదు. కాలుష్యం మూలంగా మనుషులు రకరకాల రోగాలకు గురై దవాఖానల చుట్టూ తిరిగి ఖర్చు చేయాల్సి వస్తున్నది. రోగాలు నయం కాకపోవడంతో చేసేదేమిలేక ఆయుర్వేదిక్ మందుల వైపు రోగులు దృష్టిని సారిస్తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం కూడా ఆయుర్వేదిక్ మందులను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఆయుర్వేదిక్ ప్రభుత్వ దవాఖానల్లో మందులను సమకూరుస్తున్నది. సేంద్రియ ఎరువులతో పంటలు పండిస్తే నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు ప్రచారం చేస్తున్నారు. మనకు నిత్యం అందుబాటులో ఉండే కొన్ని పదార్థాలలో ఆయుర్వేదిక్ ఔషధాలు ఎక్కువగా ఉంటాయని వాటిలో 10 రకాల పదార్థాలతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందడమే కాకుండా చర్మ సౌందర్యంతో పాటు కీళ్ల నొప్పులు నడుం నొప్పి, కడుపునొప్పి తదితర రోగాలు మటుమాయం అవుతాయని వైద్యులు సూచిస్తున్నారు. ఈ 10 రకాల ఔషధ గుణాలున్న పదార్థాలపై 'నమస్తే తెలంగాణ' అదిస్తున్న ప్రత్యేక కథనం...

షుగర్ వ్యాధికి కరివేపాకు...



ప్రతిరోజు పచ్చివి 8-10 కరివేపాకులను ఉదయం సాయంత్రం వేళల్లో తినాలి. ఈ రకంగా మూడు నెలల పాటు ప్రతిరోజు రెండు పూటలా ఆకులను నమిలితే షుగర్ వ్యాధిని నియంత్రించ వచ్చు. దీనివల్ల అధిక బరువు ఉన్నవారు తగ్గించుకోవచ్చు.

కాకర చేదుగా ఉందని నిర్లక్ష్యం చేయొద్దు...



చేదుగా ఉండే కాకరకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. కాకరకాయలో బీటా కెరోటిన్ శరీరానికి విటమిన్-'ఎ' అందిస్తున్నది. ఇందులోని కాల్షియం ఎముకలు, దంతాలకు బలాన్ని చేకూరుస్తున్నది. ఇందులో ఉండే చారంటిన్ అనే ధాతువులు రక్తంలోని చక్కెర శాతాన్ని తగ్గిస్తుంది. కాకర గింజలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

జ్ఞాపక శక్తిని పెంచే ఉసిరి...



ఎన్నో ఔషధ గుణాలు దాగున్న ఉసిరికాయతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్, దానిమ్మలతో పోలిస్తే దీనిలో 27 రెట్లకుపైగా ఎక్కువ పోషకాలు ఉంటాయి. వీటిని ఆహారంలో తరుచూ చేర్చుకోవడం వల్ల మెదడుకు సరిపడా జ్ఞాపకశక్తి, రక్త ప్రసరణ పెరుగుతుంది.


వాముతో ఆరోగ్య ప్రయోజనాలు...



మనం నిత్యం వాడే వాము(ఓమ)లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాము జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. కడుపునొప్పి, దగ్గును తగ్గిస్తుంది. వాంతులు వికారానికి పనిచేస్తుంది. ఇన్‌ఫెక్షన్ల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది.

కిస్‌మిస్‌లతో ఆరోగ్యం...

కిస్‌మిస్ పండ్లను తరుచుగా తినడం వల్ల శరీరంలోని పులుపును స్వీకరించే శక్తిగల ఆమ్లాలను సమానం చేసి జ్వరం రానీయకుండా చేస్తుంది. ప్రతిరోజు 200 మిల్లీ గ్రాములను పాలతో 50 గ్రాముల కిస్‌మిస్ పండ్లు తినడం వల్ల నరాల నిస్సత్తువ, రక్తపోటు, దీర్ఘకాల వ్యాధులు కూడా నయమవుతాయి.



పసుపు, మిరియాల పొడి...



ప్రతిరోజు పాలను వేడిచేసి అందులో చిటికెడు పసుపు, మిరియాల పొడి కలిపి తాగితే దగ్గు తగ్గుతుంది. మెత్తటి పసుపులో ఉప్పును బాగా కలిపిదానిని టూత్‌పౌడర్‌గా వాడితే దంతాల నొప్పితో పాటు నోటిలోని దుర్వాసన, పుప్పిపళ్లు నివారిచబడుతాయి.

ఉసిరికాయ, గోరింటాకు..



ఉసిరి కాయ పొడి, గోరింటాకులు కలిపి వెంట్రుకలకు రాయడం వల్ల తెల్లజుట్టును రాకుండా చేస్తుంది. ప్రతి రోజు తలస్నానానికి ముందు జుట్టుకు పేస్టుగా తయారుచేసి రాయడం వల్ల కూడా చుండ్రు తగ్గిపోతుంది.

మలినాలను తొలగించే జీలకర్ర...



శరీరంలోని మలినాలన్నింటిని జీలకర్ర తొలిగిస్తుంది. ఐరన్ విటమిన్-'సి' ఉన్న జీరా రోగనిరోధకతను పెంచుతుంది. ఒకపూట జీలకర్రను నీటిలో నానబెట్టి తాగితే కాలేయ, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. దీనివల్ల మంచి నిద్రతో బాటు బరువును తగ్గించడానికి దోహదపడుతుంది.

వేడినీళ్లలో కలిపి నిమ్మరసం తాగాలి...



ప్రతిరోజు నిద్రలేవగానే వేడి నీళ్లలో నిమ్మరసం కలుపుకొని తాగితే రోజంతా మనుషులు ఉల్లాసంగా ఉంటారు. కడుపు ఉబ్బరం సమస్యను కూడా తొలిగిస్తుంది.

పడిగడుపున గ్లాసు వేడినీళ్లు...



ఉదయం నిద్ర లేవడంతోనే ఓ గ్లాసు వేడినీళ్లను తాగాలి. దీంతో రక్త ప్రసరణ మెరుగుపడడంతో పాటు శరీరంలో ఉన్న మలినాలన్నీ బయటకు వెల్లిపోతాయి. జీర్ణసంబంధ వ్యాధులు కూడా తొలుగుతాయి. ఇలాచేస్తే కొవ్వుకరిగి బరువును కూడా తగ్గిస్తుంది. శరీరంలోని అవయావాలన్నీ సక్రమంగా పని చేయడంతో పాటు శ్వాసకోశ సమస్యలు కూడా దూరమవుతాయి.





చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు



విద్యాశాఖ 50రోజుల యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేస్తున్న మంత్రి హరీశ్‌రావు(ఫైల్)

'పది'కి పక్కా ప్రణాళిక

- 50 రోజుల యాక్షన్ ప్లాన్ విడుదల
- వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం..
- సాధించిన పాఠశాలలకు అవార్డులు
- జిల్లాలో 271 పాఠశాలలు.. 11,445 మంది విద్యార్థులు
- మంత్రి హరీశ్‌రావు దిశానిర్దేశం..
- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి నిరంతర పర్యవేక్షణ
- సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్
- ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే ఆలోచన..!
- ప్రారంభమైన ప్రత్యేక తరగతులు

సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ : 'గెలుపు ఎవరి సొత్తు కాదు.. శ్రమించి చూడు విజయం తప్పక నీ వాకిట తలుపు తడుతున్నది.' విద్యార్థి జీవితంలో పదో తరగతి ఒక మైలురాయి.. వాటి ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ, శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యం కోసం డీసీఈబీ 50రోజుల పక్కా ప్రణాళికను రూపొందించింది. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు దిశానిర్దేశం, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి నిరంతర పర్యవేక్షణలో పదోతరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక చొరవ తీసుకోవడం.. అవసరమైతే మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయడం.. ఇలా కార్యాచరణ రూపొందించుకొని వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న వైనంపై 'నమస్తే తెలంగాణ ప్రతినిధి' అందిస్తున్న ప్రత్యేక కథనం..

సిద్దిపేట జిల్లా ఏ రంగంలో చూసుకున్న నంబర్-1 స్థానంలో ఉంది. జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలు రాష్ట్రానికే స్ఫూర్తినిస్తున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా జిల్లా విద్యా శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. డిసెంబర్ మాసంలో జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, డీఈవో విజయలక్ష్మితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పదో తరగతి ఫలితాల సాధన కోసం ఏమేం చేద్దాం అనే అంశాలపై ఉపాధ్యాయుల నుంచి సూచనలు, సలహాలు మంత్రి రాబట్టారు. గతేడాది ఉత్తీర్ణత శాతంలో వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు ఈ ఏడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంగా పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని, ఉత్తీర్ణత శాతంలో వందశాతం సాధిస్తే జిల్లాకు.. మనందరికీ గౌరవం వస్తుందని మంత్రి హరీశ్‌రావు ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోల సూచనలకు అనుగుణంగా ఒక ప్రణాళికను రూపొందించారు. కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఉపాధ్యాయులతో నేరుగా ఇంటరాక్ట్ అయి వారి సూచనలకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసి జనవరి నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. అన్నిపాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆయా పాఠశాలలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకున్నారు. ప్రత్యేక తరగతుల రిజిష్టర్‌నందు ఆ రోజు నిర్వహించిన విష యం అంశాలపై, హాజరైన విద్యార్థుల వివరాలను నమోదు చేసుకుంటారు. ప్రత్యేక తరగతులకు సంబంధించి టైం టేబుల్‌ను తరగతి గదిలో ప్రదర్శిస్తారు. సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతుల బోధనకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా సంసిద్ధులై ఉండాలి. ఫిబ్రవరి మాసం 16 నుంచి 28 వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించడం, మార్చి 3 నుంచి 9 వరకు 2వ సెట్ పరీక్ష నిర్వహిస్తారు.

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 11,445 మంది విద్యార్థులు

జిల్లాలో 271 ప్రభుత్వ పాఠశాలల్లో 11,445 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీటిలో ప్రభుత్వ పాఠశాలలు ఒకటి, జిల్లా పరిషత్ పాఠశాలలు 218, మోడల్ స్కూళ్లు 14, కేజీవీబీ పాఠశాలలు 16, రెసిడెన్షియల్ పాఠశాలలు 12, ఎయిడెడ్ పాఠశాలలు ఒకటి ఉన్నాయి. ఈసారి అన్ని పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఇటీవల భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి 50రోజుల యాక్షన్ ప్లాన్ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుంచి 9.45 గంటల వరకు, సాయంత్రం 4.45 గంటల నుంచి 6గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు. సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి ఉత్తర్వులు సైతం జారీ చేశారు.

గతేడాది జిల్లా 9వ స్థానం

గతేడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో 9వ స్థానంలో నిలిచింది. ఈసారి వందశాతం సాధించి రాష్ట్రంలోనే నంబర్-1 స్థానంలో నిలిచేలా విద్యాశాఖ కృషి చేస్తున్నది. వంద శాతం ఫలితాలు సాధించిన పాఠశాలలకు నగదు పురస్కారాలతోపాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక బహుమతులు అందించనున్నారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో జిల్లా ఉత్తీర్ణత శాతం 90.2 శాతం ఉండగా, జిల్లాలోని 41పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. కాగా 94 పాఠశాలలు 89 శాతం, 25 పాఠశాలలు 75 శాతం, 6 పాఠశాలలు 60 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసే ఆలోచన..!

ఆయా పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించే పనిలో ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణపై నిఘా ఏర్పాటు చేస్తున్నారు. మండల విద్యాధికారుల పర్యవేక్షణలో మండల స్థాయిలో తరగతుల నిర్వహణ జరుగుతున్నది. ఎప్పటికప్పుడు ఎంఈవోలు, డిప్యూటీ డీఈవోలు పర్యవేక్షిస్తుంటారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆయా పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అందుకనుగుణంగా సూచనలు, సలహాలు అందించనుంది. మండల స్థాయి అధికారులైన ఎంపీడీవోలు, తహసీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, వెటర్నరీ వైద్యులు అబ్జర్వర్లుగా నియమించనున్నారు. వీరే కాకుండా థర్డ్ పార్టీ ఆయా పాఠశాలల్లో తరగతుల నిర్వహణ ఎలా జరుగుతుందనేది ఏ రోజుకారోజు జిల్లా కలెక్టరేట్‌కు నివేదికలు అందించనున్నారు.

కలెక్టర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్ ఆర్డీవోలు ముత్యంరెడ్డి, విజేందర్‌రెడ్డి, శంకర్ మంగళవారం కలెక్టరేట్ చాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, డీఆర్‌డీఏ, వ్యవసాయశాఖ అధికారుల డైరీ, రెవెన్యూ ఉద్యోగుల డైరీ, క్యాలెండర్ కలెక్టర్ ఆవిష్కరించారు. బ్యాంకర్లు,కలెక్టరేట్ ఉద్యోగులు, టీఎన్‌జీవోలు, ఐఅండ్ పీఆర్ ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర కేక్‌కట్ చేశారు.



జేసీకి న్యూఇయర్ కేకు తినిపిస్తున్న కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి



వ్యవసాయ శాఖ డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి



కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు



కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీపీవో సురేశ్‌బాబు



రెవెన్యూ శాఖ డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రవాణా శాఖ జిల్లా అధికారి రామేశ్వర్‌రెడ్డి

గజ్వేల్‌కు కొత్త అందం

- రూ. 12.50కోట్లతో ఇందిరాపార్కు-కోటమైసమ్మ రోడ్డు అభివృద్ధి
- నాలుగు లేన్లగా సీసీ రోడ్డు నిర్మాణం
- రెండు చోట్ల జంక్షన్ల ఏర్పాట్లు
- ఇరువైపులా డాట్‌ఫర్ యుటిలిటీ సౌకర్యం



ఫైబర్‌తో పాటు మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల ఏర్పాటు



ఇందిరాపార్కు-కోటమైసమ్మ రహదారి నిర్మాణ పనులు

గజ్వేల్, నమస్తే తెలంగాణ: గజ్వేల్ పట్టణం మరో అంద మైన అభివృద్ధిని సొంతం చేసుకుంటుంది. పాత గజ్వేల్ పట్ట ణంలో అభివృద్ధి వెలుగులు విరజిల్లనున్నాయి. ఇందిరాపార్కు నుంచి కోటమైసమ్మ రోడ్డు నాలుగు లేన్లగా విస్తరణతో పాటు రెండు జంక్షన్ల మధ్యలో డివైడర్, ఎల్‌ఈడీ లైట్లతో జిగేల్‌మన డానికి సిద్ధమవుతున్నది. రాష్ట్రంలో తొలిసారిగా భవిష్యత్‌లో రోడ్డు తవ్వకుండా ఇరువైపులా డాట్‌ఫర్ యుటిలిటీ సౌకర్యాన్ని కల్పిస్తూ రెండు లేన్ల సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతున్నది.

గ్రామపంచాయతీ ఉన్నప్పుడు నిర్మించిన రోడ్డును విస్తరించి గజ్వేల్ పట్టణానికి నూతన అందాలను తీసుకురావడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. పట్టణ ప్రజల కోరిక మేరకు ఇందిరాపార్కు నుంచి కోటమైసమ్మ వరకు రోడ్డు విస్త రణకు రూ.12.50కోట్లను మంజూరు చేశారు. 1.3కిలోమీటర్ల పొడవునా రహదారి నిర్మాణం కోసం టెండర్లు పూర్తయి ఇప్ప టికే ఇరువైపులా డ్రైనేజీ పనులు ప్రారంభం కాగా, జూనియర్ కళాశాల ముందు రోడ్డు పనులు కూడా ప్రారంభించారు. ప్రస్తు తం రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల బస్సులు, భారీ వాహనాలు వెళ్లడానికి వీలు లేకపోవడంతో ఈ ప్రాంతంలో వ్యాపార దుకా ణాలు నిర్మించలేదు. రోడ్డు విస్తరణ జరిగితే ఇరువైపులా దుకా ణాలు వెలువడడమే కాకుండా త్వరలో ఏర్పడనున్న రైల్వే స్టేష న్‌కు ప్రధాన మార్గంగా మారడంతో ఈ ప్రాంతం ఎప్పటికి రద్దీగా ఏర్పడి అన్నిరకాల అభివృద్ధికి అవకాశాలు ఏర్పడుతా యని పట్టణవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా కిందివాడకు చెందిన పలువురు ప్రజలు రోడ్డు విస్తరణ పనులను ముమ్మరం చేయాలని కోరుతుండగా, ఇరువైపులా ప్రజలు సైతం సహకరిం చడం వల్ల పనుల్లో వేగవంతం పెంచుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ప్రత్యేకతతో..

ఇందిరాపార్కు నుంచి కోటమైసమ్మ వరకు రోడ్డు విస్తరణ పనులు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన పద్ధ తుల్లో నిర్మిస్తున్నారు. డివైడర్‌కు ఇరువైపులా రెండు లేన్లతో సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతున్నది. ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీల నిర్మా ణాలను చేస్తారు. మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి పూలమొ క్కలు పెంచడంతోపాటు ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తారు. ఇందిరాపార్కు, కోటమైసమ్మ వద్ద జంక్షన్లను ఏర్పాటు చేసి మధ్యలో రోటరీ నిర్మాణాలను చేపడుతారు. రోడ్డు మొత్తం సీసీతో ఏర్పాటు చేయడం వల్ల అనేక ఏండ్లుగా మన్నికగా ఉండ డంతో పాటు పట్టణంలో గుంతలు ఏర్పడకుండా చర్యలు చేప డుతున్నారు.

కొత్తతరహాలో..

రాష్ట్రంలో ఎక్కడా నిర్మించని విధంగా గజ్వేల్‌లో ప్రయోగా త్మకంగా ఇందిరాపార్కు నుంచి కోటమైసమ్మ వరకు డాట్‌ఫర్ యుటిలిటీ సౌకర్యం కల్పిస్తున్నారు. ఫుట్‌పాత్, డ్రైనేజీతో పాటు ఇరువైపులా ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా భవి ష్యత్‌లో రోడ్డు తవ్వకుండా కేబుల్, వాటర్‌పైప్‌లు ఏర్పాటు చేసుకునే వీలు కల్పిస్తున్నారు. తద్వారా పట్టణ విస్తరణ జరిగిన ప్పటికీ రోడ్డు తవ్వకుండానే వివిధ రకాల సౌకర్యాలను వినియో గించుకునే వీలు అందుబాటులోకి తెస్తున్నారు. ఇందుకు అవ సరమైన ప్రత్యేక ఏర్పాట్లను కల్పిస్తున్నారు.

సీఎం కేసీఆర్ ప్రత్యేక ఆసక్తి..

గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు-కోటమైసమ్మ రహదా రిని అందంగా అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఇండ్ల కోల్పో యిన వారికి అవసరమైతే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిం చడంతో పాటు పలు విధాల ఆదుకోవడానికి సూచనలు కూడా చేశారు.

పట్టణానికి మరింత మేలు



ఇందిరాపార్కు, కోటమైసమ్మ రోడ్డు పనులు పూర్తయితే గజ్వేల్ పట్టణం మరింత అందంగా మారనున్నది. స్థానిక ప్రజలకు ఉప యోగకరంగా రహదారి మారు తున్నది. పట్టణ వాసులు ఎక్కువ మంది ఈ రోడ్డు గుండానే వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. దీనిని గుర్తించే స్థానికుల విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ భారీగా నిధులు మంజూరు చేశారు.

-భాస్కర్, నగరపంచాయతీ చైర్మన్

స్థానికులు సహకరిస్తున్నారు



ఇందిరాపార్కు, కోటమైసమ్మ రహదారి విస్తరణ పనులకు స్థాని కులు సహకరిస్తున్నారు. విస్తరణ వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న వారికి కొంత ఇబ్బంది ఏర్పడిన భవిష్యత్‌లో అంతకన్న ఎక్కువగా మేలు జరుగుతున్నదని గుర్తించి స్వచ్ఛందంగా సహకరిస్తున్నారు. పట్టణ ప్రజల సహకారం వల్ల రోడ్డు పనులు వీలైనంత తొందరగా పూర్తి చేయడానికి చర్యలు చేపడుతాం.

-బాలాప్రసాద్, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ

గాంధీ టు నాగారం రోడ్డు

- శరవేగంగా హుస్నాబాద్ దవాఖాన బైపాస్ రోడ్డు పనులు
- రూ.1.22కోట్ల నిధులతో 800మీటర్ల మేర డబుల్ రోడ్డు నిర్మాణం
- కంకర మిక్సింగ్ పనులు ముమ్మరం



కంకర మిక్సింగ్ వేసిన దృశ్యం



రోడ్డుపై కొత్తగా నిర్మించిన కల్వర్టు



రోడ్డుపై రోలింగ్

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ విగ్రహం నుంచి దవాఖాన మీదుగా నాగారం రోడ్డు వరకు బైపాస్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గాంధీ చౌక్ నుంచి నగర పంచాయతీ వరకు ఉన్న సింగిల్‌రో డ్డును డబుల్ రోడ్డుగా మార్చడంతో పాటు దవా ఖాన నుంచి శిథిలమైన సీసీని తొలగించి డబుల్ తారు రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఇందుకు గాను భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ల కృషితో రూ.1.22కోట్ల నిధులు మంజూరయ్యాయి. పను లకు కూడా మంత్రి హరీశ్‌రావు స్వయంగా శంకు స్థాపన చేశారు. ప్రస్తుతం దవాఖాన నుంచి పనులు ప్రారంభమయ్యాయి. సీసీని తొలగించి ఆ స్థానంలో కంకర మిక్సింగ్ వేసి యంత్రాలతో తొక్కిస్తున్నారు. ఈరోడ్డు పనులు పూర్తయితే సుమారు దశాబ్ద కాలంగా ప్రయాణికులు పడు తున్న ఇబ్బందులు తొలగిపోతాయి. కరీంనగర్ నుంచి హుస్నాబాద్ పట్టణంతో పాటు స్టేషన్ జన గామ, చేర్యాల, స్టేషన్ ఘనపూర్, నల్లగొండ, సూర్యాపేట తదితర పట్టణాలకు ఈ బైపాస్ ద్వారానే వాహనాలు వచ్చిపోతుంటాయి. రోడ్డు పూర్తిగా శిథిలం అవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడేవారు. మంత్రి, ఎమ్మెల్యేల కృషి తో నిధులు మంజూరు కావడంతో పాటు పనులు శరవేగంగా జరుగుతుండటంతో పట్టణ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

800మీటర్ల పొడవుతో తారు రోడ్డు నిర్మాణం..

గాంధీ చౌక్ నుంచి దవాఖాన వరకు 220మీ టర్లు, దవాఖాన నుంచి నాగారం రోడ్డు వరకు 580మీటర్ల మేర డబుల్ తారు రోడ్డు నిర్మాణం చేయనున్నారు. మొత్తం 800 మీటర్ల పొడవుతో 7మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరుగుతు న్నది. రోడ్డుకు ఇరువైపులా 1.5మీటర్ల చొప్పున బీటీ షోల్డర్లు నిర్మిస్తారు.450మిల్లీ మీటర్ల ఎత్తులో కంకర మిక్సింగ్ వేసి 80మిల్లీ మీటర్ల ఎత్తుతో విట మిన్ మిక్సింగ్ (తారు) వేయనున్నారు. పనులు మొత్తం నాణ్యతగా చేసేలా ఇప్పటికే సదరు కాం ట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈరోడ్డుపై ఇప్పటికే ఒక కల్వర్టు నిర్మాణం పూర్తయింది. దవాఖాన నుంచి నాగారం రోడ్డు వరకు పనులు పూర్తి చేసిన అనంతరం గాంధీ నుంచి కరీంనగర్ డబుల్‌రోడ్డు వరకు పనులు ప్రారంభించనున్నట్లు కాంట్రాక్టర్ తెలిపారు.

నెల రోజుల్లోగా పనులు పూర్తి



దవాఖాన బైపా స్‌రోడ్డు పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయిస్తాం. పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యంగా చేయించేం దుకు కాంట్రాక్టర్‌కు ఇప్పటికే ఆదేశించాం. ప్రస్తుతం కంకర పనులు జరుగుతున్నాయి. రోడ్డు ఎక్కువ ఏండ్లు నాణ్యతగా ఉండేలా చేయాల్సిన అన్ని పనులు చేయిస్తున్నం. మంత్రి, ఎమ్మె ల్యేలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున పనులు తప్పకుండా నాణ్యతగా ఉంటాయి. ఈరోడ్డు పూర్తయితే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. సిద్దిపేట రోడ్డు నుంచి డిపో, దవాఖాన మీదుగా భారీ వాహనాలు సైతం సులువుగా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. పనులను ఎప్పటిక ప్పుడు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నం.

-సాజిద్, ఆర్అండ్‌బీ ఏఈ -హుస్నాబాద్

రైతులకు ఉద్యాన శాఖ రాయితీలు

■ కూరగాయలు, పూలు, పండ్ల తోట సాగుకు ప్రోత్సాహకాలు
■ పూర్తి సబ్సిడీపై యంత్ర పరికరాల పంపిణీ


రైతుకు సబ్సిడీపై తైవాన్ స్ప్రేయర్‌ను అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)

సిద్దిపేట అర్బన్ : ఆరుగాలం... నిత్యం రెక్కలు ముక్కలు చేసుకొని శ్రమించి దేశానికి అన్నం పెట్టే రైతన్నకు తెలంగాణ సర్కారు అండగా నిలుస్తుంది. అడుగడుగునా రైతన్నకు చేయూతనిస్తుంది. రైతుల ప్రయోజనార్థం భారీ సబ్సిడీలు ఇస్తుండటంతో.. రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరుగుతుంది. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ.. ఆర్థికంగా ఎదుగుతున్నారు. వ్యవసాయం దండుగ.. కాదు పండుగ అనీ రైతులు నిరూపిస్తున్నారు. ఉద్యాన శాఖ (హార్టికల్చర్) ఎస్సీ, ఎస్టీ రైతులకు వివిధ సబ్సిడీ పథకాలు అందిస్తుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఆ దిశగా రైతులను ప్రోత్సహిస్తూ రాయితీలు కల్పిస్తూ పంటల సాగు విస్తీర్ణం పెంచుతుంది.

మన రాష్ట్రంలో ఉద్యాన పంటల విస్తీర్ణం చాలా తక్కువ ఉంది. ఫలితంగా అనేక పంటలను ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసు కుంటుంది. ఈ క్రమంలో అనేకసార్లు కూరగాయలు, పండ్లు, పూల ధరలు భారీగా పెరుగుతున్నాయి. వీటిని దృష్టి పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగు పెంచడానికి రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తుంది. పంటల సాగులో ఉపయోగపడే యంత్ర పరికరాలు, పనిముట్లను ప్రభుత్వం పూర్తి సబ్సిడీపై ఇస్తుంది. వీటిలో ముఖ్యంగా దుక్కి దున్నే యంత్రాలు, కలుపు తీత యంత్రాలు, మందు పిచికారీ యంత్రాలు. పంటలను కాపాడుకోవడానికి వినియోగించే కవర్లు...తదితర వాటిని వ్యవసాయ, ఉద్యానవన శాఖలు రైతులకు సబ్సిడీపై ఇస్తూ.. పంటల సాగును ప్రోత్సహిస్తున్నాయి. అలాగే, ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ విధానం ముఖ్యమైనది.

మల్చింగ్ విధానం అమలుకు ప్రభుత్వం 50 శాతం రాయితీ కల్పిస్తుంది. ఇందులో భాగంగా ఒక హెక్టారుకు రూ. 16 వేలు ఖర్చు అవుతుండగా, రెండు హెక్టార్లకు రూ. 32 వేలు ఖర్చవుతోంది. ఇందులో 50 శాతం ప్రభుత్వం రాయితీ రూపంలో భరిస్తుండగా, మిగతాది రైతులు భరించుకోవాలి. ఈ విధానం మూలంగా రైతులకు విస్తృత ప్రయోజనాలు చేకూరుతాయి. టార్పాలిన్లు కూడా రైతులకు 50 శాతం సబ్సిడీపై ఉద్యాన శాఖ అం దజేస్తుంది. టార్పాలిన్ పూర్తి ధర రూ.2500లు కాగా, 50శాతం సబ్సిడీపై రైతులకు రూ.1250లకే ఇస్తారు. ఒక్కో రైతుకు రెండు టార్పాలిన్లు సబ్సిడీపై ఇస్తారు. ఎంత మంది రైతులకైనా ఇస్తారు.

కూరగాయల పంటలను సాగు చేసే రైతులకు ఎక్కువగా ఉపయోగపడే స్ప్రేయర్లను 50శాతం సబ్సిడీపై ఇస్తున్నారు. బ్యాట్రి స్ప్రేయర్ పూర్తిధర రూ. 4,500లు కాగా, 50శాతం సబ్సిడీపై రైతుకు రూ.2,250లకు, తైవాన్ స్ప్రేయర్ పూర్తి ధర రూ.16,000లు, 50శాతం సబ్సిడీపై రైతులకు రూ.8వేలకే ఇస్తారు. షెడ్ నెట్స్‌కు ప్రభుత్వం భారీ సబ్సిడీపై ఇస్తుంది. 95 శాతం సబ్సిడీపై షెడ్ నెట్స్ అందజేస్తుంది. ఒక ఎకరంలో షెడ్‌నెట్‌కు రూ.19,34,920లు (పూర్తిధర) కాగా, ప్రభుత్వం రూ.18,38,174లను సబ్సిడీగా ఇస్తూ.. రైతు వాటాగా రూ. 96,746లు చెల్లించాలి. అర ఎకరంలో షెడ్‌నెట్‌కు రూ. 10,34,977లను సబ్సిడీ ఇస్తుండగా, రైతులు కేవలం రూ. 54,550లు చెల్లిస్తే సరిపోతుంది. షెడ్ నెట్ అమలులో ఒక ఎకరం లేదా అర ఎకరం రెండు విధానాలను మాత్రమే అనుమతిస్తారు. రైతులు ఉద్యానవన శాఖ ఇచ్చే ప్రోత్సహాలను వినియోగించుకోవాలి.

సద్వినియోగం చేసుకోవాలి..



కూరగాయలు, పూలు, పండ్ల తోటల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అమలు రాయితీలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఒకప్పుడు వ్యవసాయం అంటే నిరుత్సాహం చూపే రైతులు.. నేడు ప్రత్యేక ఉత్సాహం చూపుతున్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది.

– కె.రామలక్ష్మి (ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖల జిల్లా అధికారి సిద్దిపేట)


వర్గల్‌లో సాగు చేస్తున్న క్యాబేజీ తోట


ఉద్యానవన శాఖ ఇచ్చిన సబ్సిడీతో ఏర్పాటు చేసిన పాలీహౌస్ (ఫైల్)

రైతుల శ్రేయస్సు ఓర్వలేని ప్రతిపక్షాలు..

◆ టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్


విలేకరులతో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్ తదితరులు


గజ్వేల్ టౌన్ : తెలంగాణ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేసి రైతాంగానికి ఆదుకోవడానికి వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్‌ను అందిస్తుంటే రైతు శ్రేయస్సును ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండ మధు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి పాలకులు వ్యవసాయ రంగానికి కనీసం 8 గంటల పాటు కరెంట్ ఇవ్వలేదన్నారు. అప్పుడు అధికారంలో ఉండి.. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు సమాధానం చెప్పాలన్నారు.
రైతుల బాగు కోసం.. వ్యవసాయాన్ని బతికించడానికి ప్రభుత్వం నిరంతరం కరెంట్‌ను సరఫరా చేస్తుంటే.. ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రైతులు బాధలు తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. వారి శ్రేయస్సు కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కోటి ఎకరాల మాగానికి సాగునీరు అందించే లక్ష్యంతో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు, కాల్వల నిర్మాణ పనులు త్వరితగతిన జరుగుతున్నాయని తెలిపారు. ఇదంతా సీఎం కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుల ఘనతే అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా బతకాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని రంగాలకు అధిక ప్రాధాన్యతను కల్పించి నేడు దేశంలోనే నెంబర్ వన్ ప్రభుత్వంగా నిలుస్తుందన్నారు. అన్ని సామాజిక వర్గాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఏర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో టీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పాండుగౌడ్, టీఆర్‌ఎస్ నేతలు పాల రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజాం, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని కలిసిన మైనార్టీ నాయకులు


ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని కలిసిన లచ్చపేట మైనార్టీ నాయకులు

దుబ్బాక, నమస్తే తెలంగాణ : నగర పంచాయతీలోని లచ్చపేట వార్డులో మైనార్టీ కమ్యూనిటీ భవన్‌కు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ.5లక్షలు నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని మైనార్టీ నాయకులు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో లచ్చపేట మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ సలీం, ఉపాధ్యక్షుడు ఎండీ అల్తాఫ్, నాయకులు ఎండీ అలీం, ఎండీ హుసేన్ తదితరులు ఉన్నారు.

SUPER HIT...నేడే చూడండి



శ్రీ మయూరి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.00, 2.30, 6.00, 9.30
సత్యం 70ఎంఎం - అమీర్‌పేట్ 11.30, 2.30, 6.30, 9.30
జిపిఆర్-కూకట్‌పల్లి 4.20, 10.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35, 1.35, 4.35 7.35, 10.35
M CUBE - అత్తాపూర్ 10.40AM,1.30PM, 4.35PM
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 11.00, 5.00, 11.00 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 1.00
పివిఆర్ -పంజాగుట్ట 1.30PM, 7.20PM
బిగ్ సినిమాస్ -శామీర్‌పేట్ 4.30
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.15 AM, 4.50PM
తాల్లూరి -ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 6.15, 9.15PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 11.00AM, 7.45PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.20, 4.20, 10.40PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15AM, 7.50 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.15AM, 4.05 PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 1.35, 7.30PM
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.30
మంజీరామాల్-కూకట్‌పల్లి 1.20, 7.35
CCPL-మల్కాజ్‌గిరి 1.20, 7.35
మంత్రామాల్ -అత్తాపూర్ 4.40, 10.05
సినీటౌన్ - మియాపూర్ 11.00, 2.30, 6.00PM
శివగంగ -దిల్‌సుఖ్‌నగర్ 6.15
రాధిక- కాప్రా 10.30AM, 7.25PM
టివోళి - సికింద్రాబాద్ 10.45AM, 4.30PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00AM, 4.30PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30AM, 8.00PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.20, 1.25, 7.20PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40AM, 4.30PM
ఎస్2 సినిమాస్- వరంగల్
ప్రతిమా - కరీంనగర్
శ్రీరమణ కాంప్లెక్స్- అంబర్‌పేట్ 11.15AM, 2.15PM
రాఘవేంద్ర కాంప్లెక్స్- దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
సంతోష్ 70ఎంఎం- అబిడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
స్వప్న కాంప్లెక్స్- కాటేదాన్ 6.00 PM
కుమార్- కాచిగూడ 11.00, 2.00, 6.00, 9.00
లక్ష్మీ 70ఎంఎం- శంషాబాద్ 11.30, 2.30, 6.15, 9.15
అంజలి 70ఎంఎం- అబిడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
విష్ణు 70ఎంఎం- వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
సూపర్ - బాలాపూర్ 11.00AM, 2.00PM
శ్రీదేవి 70ఎంఎం- ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
అంబ 70ఎంఎం- మెహదీపట్నం 11.30, 2.30, 6.30, 9.30
యాదగిరి - సంతోష్‌నగర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి 70ఎంఎం- చిలకలగూడ 11.15, 2.15, 6.15, 9.15
సాయిపూజ 70ఎంఎం- సూరారం 11.00, 2.00, 6.00, 9.00
మెట్రో 70ఎంఎం- బహదూర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
శ్రీప్రేమ 70ఎంఎం- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00

లక్ష్మణ్- వరంగల్
కిన్నెరసాని- ఖమ్మం
వెంకటసాయి- కరీంనగర్
అశోక- నిజామాబాద్
బాలాజీ- మహబూబ్‌నగర్
వెంకటేశ్వర- నల్గొండ
వెంకటేశ్వర - బాన్సువాడ
మయూరి - మంచిర్యాల
నటరాజ్ -జగిత్యాల
శాంభవి-కాజీపేట
లక్ష్మి - సిరిసిల్ల
హరిహర - జమ్మికుంట
విశ్వరూప - కొత్తగూడెం
శాంతి- పాల్వంచ
గోపాలకృష్ణ-భద్రాచలం
లలిత-ఇల్లందు
సత్యభాస్కర-మణుగూరు
బాలాజీ-దమ్మాపేట్
నరసింహ్మా-ఎన్కూర్
సాగర్ డీలక్స్-మెదక్
బాలాజీ-సిద్దిపేట
అనురాగ్-జహీరాబాద్
సంతోష్-రామాయంపేట్
పరమేశ్వరి-షాద్‌నగర్
రంగ-వనపర్తి
నవరంగ్-గద్వాల్
రామకృష్ణ-నాగర్‌కర్నూల్
రాఘవేంద్ర-జడ్చర్ల
అశోక-కల్వకుర్తి
వెంకట్రామ-అశ్వరావుపేట
లక్ష్మీ-అచ్చంపేట్
మహేశ్వరి-నారాయణపేట్
శ్రీదేవి-కొత్తకోట
సత్యసాయి-కొల్లాపూర్
వెంకటేశ్వర-అమన్‌గల్
శ్రీమాధవ్-ఐజా
రాఘవేంద్ర-మక్తల్
సాయికృష్ణ-కోదాడ
అలంకార్-సూర్యాపేట
రాఘవ-మిర్యాలగూడ
లక్ష్మీశ్రీనివాస-మధిర
రామకృష్ణ-నకిరేకల్
శ్రీనివాస-తాండూర్
భవాని-పరిగి
కృష్ణ కళామందిర్-జనగాం
రామ్‌రాజ్ కళామందిర్-నర్సంపేట్
శ్రీనివాస-మహబూబాబాద్
ఆనంద్-భూపాలపల్లి
అన్నపూర్ణ-చెల్పూర్
భారతీయ-వర్ధన్నపేట్
వెంకటేశ్వర-తొర్రూర్
మెహర్‌రంగ-పసర
ఎస్.ఎన్.టి.-రాయ్‌చూర్
సత్యనారాయణ-చండూర్
సాయికృష్ణ-మెట్‌పల్లి
సాయిబాబ-హుజూర్‌నగర్
శ్రీనివాస-మహబూబాబాద్
కాకతీయ-పరకాల
మణికంఠ-చేవెళ్ల
శ్రీనివాస-నర్సాపూర్
